**ప్రభుత్వం ఏమైనా పరిశీలిస్తున్నదంటే అది పూర్తికావడానికి ఎంత కాలం పట్టుతుందో ఎవరికీ తెలియదని. తీవ్రంగా పరిశీలిస్తున్నదంటే అది ఎన్నటికీ జరగకపోవచ్చునని ఎంతకాలమైనా ప్రభుత్వం ఉండవచ్చు కాని ప్రభుత్వంతో పనిపడిన మానవుల మాట?**

---

**ఉదయానే** పోస్ట్‌మన్ వీరాస్వామి ఉత్తరాలూ అవీ బట్వాడా చేయడానికి పోస్టాఫీసు వదిలి బయటికి వచ్చాడు.

కానీ, ఆ సమయానికి అతనికక్కడ నరసమ్మగారు కనిపించలేదు.

వీరాస్వామి ఆశ్చర్యపోయాడు.

రోజూ వీరాస్వామి ఉదయంపూట ఉత్తరాలు బట్వాడా చేయడానికి వెళ్ళేముందు ప్రప్రథమంగా అతనికి ప్రత్యక్షమై పలకరించేది నరసమ్మగారే. అలాటిది—ఆ రోజు ఆవిడ కనిపించకపోవడంతో వీరాస్వామికి అమితంగా ఆశ్చర్యం కలిగింది.

వీరాస్వామికి జ్ఞాపకం ఉన్నంతవరకూ నరసమ్మగారు అలా ఉదయానే పోస్టాఫీసుకు రాకపోవడం అదే మొదటిసారి.

రోజూ వీరాస్వామి కనిపించడంతోనే, "నాయనా! ఈ పూట ఏమైనా ఉత్తరాలు వచ్చాయా?" అంటూ అడిగేది నరసమ్మగారు.

మొదట్లో వీరాస్వామి ఆవిడ వయస్సుకూ, ఆత్రుతకూ జాలిపడుతూ, "మీకేమీ రాలేదమ్మా" అనేవాడు. అయినా, నరసమ్మగారు అధైర్యపడడం కానీ, సహనాన్ని కోల్పోవడం కానీ, ఆశను వదులుకోవడం కానీ చేయలేదు.

ఆవిడ రోజూ ఉదయానే పోస్టాఫీసుకు వెళ్ళి, వీరాస్వామిని దర్శించుకునేది. రోజూ వేసే ప్రశ్నే వేసేది. రోజూ వచ్చే జవాబునే వినేది. 'రేపు తప్పక రావచ్చు' అనే ఆశ ఎదలో కదలాడగా, జరాభారంలో వంగిపోయిన శరీరాన్ని భారంగా ఈడ్చుకుంటూ ఇంటికి వెళ్ళిపోయేది.

వీరాస్వామి నరసమ్మగారిని తెలుసుకున్న తొలి రోజుల్లో ఆవిడ వేసే ప్రశ్నకు సవ్యంగా, శాంతంగా జవాబిచ్చేవాడు. అయినా అప్పుడప్పుడు విసుగు పడేవాడు కూడా. డ్యూటీ చేసే నిమిత్తం ఆఫీసు వదిలి బయటికి వచ్చేటప్పటికి తలమీద నిండా కప్పుకున్న తెల్లని ముసుగులో ప్రత్యక్షమై పలకరించే నరసమ్మగారిని చూడడంతోనే అతనికి ఆగ్రహం కలిగేది. బయలుదేరుతూనే అపశకునం ఎదురైందని బాధపడేవాడు. అయినా, ఆవిడ వయస్సునూ, ఆత్రుతనూ చూసి ఏమీ అనలేకపోయేవాడు.

అలాటి సందర్భాలలో—"ఎందుకమ్మా, అంత ప్రయాసపడి ఇంతదూరం వస్తారు? పోస్టాఫీసువరకూ వచ్చే ఉత్తరాలు ఇంటికి రాకపోతాయా? మీకేమైనా ఉత్తరం వస్తే నే

---

**ఎ. ఎస్. రామారావు**




STATE CENTRAL LIBRARY HYDERABAD

నందిస్తాను కదటమ్మా!" అనేవాడు వీరాస్వామి.

ఆ మాటలకు నరసమ్మగారు తనలో తానే నవ్వుకునేది. "ఆ! ఏం వస్తుందో, ఎప్పుడు వస్తుందో? అయినా నా ఆత్రుత నాది, నాయనా" అంటూ వెళ్ళిపోయేది.

అయినా, ఆవిడ మాత్రం రావడం మానలేదు. రోజూ వేస్తున్న ప్రశ్న వేయడం మానలేదు. రోజులాగానే వట్టి చేతులతో తిరిగి వెళ్ళిపోవడమూ తప్పలేదు.

రాను రాను వీరాస్వామి ఆవిడ వాలకంచూసి మతిచెడ్డ మనిషేమోనని భ్రమించాడు—ఇన్నాళ్ళుగా ఆవిడ ఎదురుచూసే ఉత్తరం రాక పోవడంతో. అప్పటినుంచీ అతను—"అమ్మా! ఉత్తరాలైతే చాలా వచ్చాయి కానీ, మీ పేర ఏమీ రాలేదు" అంటూ నరసమ్మగారిని అపహాస్యం చేస్తూ వెళ్ళిపోయేవాడు.

నరసమ్మగారు చిన్నహాసంతో నిట్టూరుస్తూ, తిరిగి వెళ్ళిపోతూ "పోనీలే, నాయనా" అనడం కూడా వీరాస్వామి వినిపించుకునేవాడు కాదు.

నిజానికి నరసమ్మగారికి నా అన్నవారెవ్వరూ లేరు, ఉత్తరాలు వ్రాయడానికి. సుమారు అయిదారేళ్ళ క్రితం ఆవిడ భర్త చయనులు మరణించడంతో ఆవిడ ఏకాకి అయిపోయింది.

అయితే, ఆవిడ రోజూ ఉదయానే పోస్టాఫీసుకు వెళ్ళడంలో అర్థం లేకపోలేదు.

ముప్ఫై ఇరవైయిదు సంవత్సరాలపాటు నిరాటంకంగా తాలూకా ఆఫీసులో గుమస్తాగా పనిచేసి విరమించిన చయనులు ఆ పిమ్మట కొన్ని సంవత్సరాలపాటు తనకు రావలసిన ప్రావిడెంటుఫండు వగైరాలకోసం నానా అవస్థలూ పడి, ఇక సొమ్ము చేతి కందుతుందన్న సమయంలో అకస్మాత్తుగా కన్ను మూశాడు.

భర్త పోవడంతో నరసమ్మగారి బతుకు నరకమే అయిపోయింది. చయనులు బతికి వున్నప్పుడు అతనికి రావలసిన సొమ్ము ఎంత దూరంగా వున్నదో, ఆయన పోవడంతో ఆ సొమ్ము అంత దూరంగానూ తొలగిపోయింది. ఆదుకోవడానికి నా అన్నవాళ్ళు లేరు. పైగా, చయనులు చేసిన అన్నేళ్ళ ఉద్యోగ జీవితంలోనూ నరసమ్మగారికోసం ఏమీ వెనకెయ్యకపోవడంతో ఆవిడ బతుకు నడివీధిని పడింది. ఆవిడది ఒంటిపూట భోజనమే అయినా, ఏ రోజు కారోజే అది కూడా దొరకడం కష్టమైపోయేది. ఇలాటి పరిస్థితుల్లో యాభై అయిదేళ్ళ మనిషి ఎనభై ఏళ్ళ మనిషికంటే మరీ అధ్వాన్నంగా అయిపోయింది.

ఆ స్థితిలో ఆవిణ్ణి చూసిన చయనులుగారి పరిచయస్తులు కొందరు జాలిపడి, నరసమ్మగారికి చెందవలసిన చయనులు సొమ్ముకోసం చేయవలసిన ప్రయత్నాలన్నీ చేసి, విసిగి వేసారి, చేసేది లేక, ఆ ప్రభుత్వ శాఖాధిపతి పేర

# ఎర్రటేపు

నరసమ్మగారిచేత దరఖాస్తు వ్రాయించి పంపించారు.

సంవత్సరాల తరబడి ప్రయత్నిస్తున్నా ఆనాటి వరకూ తన భర్త తాలూకు సొమ్ము తనకు అందకపోవడంతో నిరాశపొందిన నరసమ్మగారు ఏం చేయాలో పాలుపోక "ఏడుకొండలవాడా! వెంకటరమణా! తండ్రీ! ఈమారైనా నా మొర నాలకిస్తే నీ దర్శనం చేసుకుని, నీలాలు సమర్పిస్తా"నని మొక్కుకుంది.

అంతే!

చచ్చి స్వర్గాన ఉన్న చయనులు భార్య పంపుకున్న దరఖాస్తు రూపంలో ప్రభుత్వాధిపతి ముందు చేతులు కట్టుకుని తన గోడునంతటినీ ఏడుస్తూ చెప్పుకున్నాడు. తన మరణంతో భార్య ఎలాటి అవస్థల పాలయిందో వివరించుకున్నాడు.

సాధారణంగా ఇలాటి విన్నపాలను ప్రభుత్వోద్యోగులు వింటున్నట్లు కనిపించినా, ఏ ఒక్క మాటా వినిపించుకోరు. వాళ్ళ చెవు లెప్పుడూ దిమ్మవేసే ఉంటాయి. కాస్త 'తైలం' పడితే కానీ ప్రతిఫలం కనిపించదు.

అయినా, ఆ అధికారిలో ఇంకా మానవత్వం నశించలేదేమో! చయనులు చెప్పుకున్నదంతా సావధానంగా, సానుభూతితో విని, "అయ్యా పంతులుగారూ! మీరు నా అసిస్టెంటును కలుసుకోండి. అతనికి వ్రాస్తున్నాను. అతను మీ ఆవిణ్ణి కష్టాలనుంచి గట్టెక్కేటట్టు చేస్తాడు" అంటూ చయనులు నడుంచుట్టూ 'ఎర్రటేపు' కట్టి, మొహంమీద 'అర్జంటు' ముద్రవేసి బంట్రోతును తోడిచ్చి తన కింది ఉద్యోగి దగ్గరకు పంపించేశాడు. తను చేసిన ఈ ఘన కార్యాన్ని నరసమ్మగారికి తెలియపరుస్తూ, ఆవిడ పేర ఉత్తరం ముక్క కూడా వ్రాసి పడేశాడు.

నరసమ్మగారు అర్జీ పెట్టుకున్న ముహూర్త బలమో, ఏడుకొండలవాడి దయో కానీ, నెల రోజులు తిరిగేసరికి ఆవిడ పెట్టుకున్న దరఖాస్తుకు జవాబు అందింది—అర్జీమీద అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టూ, సాధ్యమైనంత త్వరలో ఆమెకు సొమ్ము ముట్టే ఏర్పాటు చేస్తున్నామనీ.

ఆ ఉత్తరంతో నరసమ్మగారిలో ఆశలు తిరిగి చిగురించసాగాయి. పోయిన ఉత్సాహాన్ని తిరిగి కూడగట్టుకుని, ఏనాటి కానాడే 'ఈనాటితో నా రోజులు బాగుపడతా' యనుకుంటూ పోస్టాఫీసును రోజూ దర్శించసాగింది నరసమ్మగారు.

ఇక్కడ ఇలా ఉండగా—

చిన్న అధికారి దగ్గరకి వచ్చిన చయనులు నష్టం కోసాలలోపలు పేరు మాటిమాటికి కలం కిందా నలుగుతున్నాడు. ఇన్నాళ్ళలోనూ ఆయనకు చయనులును చూడడానికి వీలు కలగలేదు మరి!

నష్టం రోజులనిమ్మటి ఆ అధికారి అర్థంయినా పేరు మనిషిని పెట్టేవారు చెప్పలేని రావడంతో, చయనులులాగా అతని దగ్గర సమీపాలు సమస్తుల్ని అందరినీ 'మిస్టర్' చెయ్యడంతో చయనులు కూడా తారసిల్లాడు. కాని, ఆ పూర్తి స్థితిలో చయనులు చెప్పుకోదలిచింది వినే స్థితిలో లేడు ఆ అధికారి. అందుకని అతన్ని ఇలాటి వ్యవహారాలు చూస్తున్న సెక్షన్ హెడ్ దగ్గరికి పంపిస్తూ, సంగతి కనుక్కోమన్నాడు.

చయనులు ఎదురుచెప్పలేక, అధికారి ఆజ్ఞ మేరకు సెక్షన్ హెడ్ దగ్గరకు వెళ్ళాడు.

చయనులును చూస్తూనే సెక్షన్ హెడ్ అతను ఏ జిల్లావాడో, ఏ కులానికి చెందినవాడో,

సరస్వతి

చిత్రం — ఒ. వి. ఎస్. గుప్త (మదనపల్లె)



ఏ గోత్రికుడో, ఉత్తరాదివాడో, దక్షిణాదివాడో తెలియక తికమకపడి, అతగానితో డైరెక్టుగా మాట్లాడడానికి మొహమాట పడి, అలాటి వ్యవహారాలు చూస్తున్న కింద గుమాస్తాను పిలిచి, చెవిలో రహస్యంగా చెప్పాడు— "ఫలితం ఉంటుందేమో చూడు" అని.

ఆ గుమాస్తా చయనులును కూడా తీసుకుపోయాడు తన సీటుకు. ఒక్కసారి చయనులును నఖశిఖ పర్యంతం పరకాయించి చూసి హడలిపోయాడు—చయనులు పాదాలు అటునుంచి ఇటు తిరిగి వుండడం చూసి. 'అమ్మ బాబోయ్!' అని కేక వేయబోయి తమాయించుకున్నాడు. ఈమాదిరి దయ్యాల వ్యవహారంలో ఫలితం ఉండదని నిశ్చయించుకున్నవాడై, ఏ దిక్కూ తోచక, ఎందుకైనా మంచిదని చయనులుమీద మూడు మణుగుల బరువున్న ఫైళ్ళను మూడు నెలలపాటు కప్పిపెట్టి దిగ్బంధం చేశాడు.

అయితే చయనులు ఊరుకోలేదు. ఏదో విధంగా ఆ బరువులోనుంచి బయటపడి "నా సంగతేమిటి?" అంటూ ఆ గుమాస్తాను నిలదీసి అడిగాడు.

బతికున్నవాళ్ళే కాకుండా, చచ్చినవాళ్ళు కూడా అలా సాధించడానికి పూనుకోవడంతో ఆ గుమాస్తాకు ఆగ్రహం కలిగింది.

"నీ సంగతా? ఇదుగో, చెబుతున్నాను. విను" అంటూ ఒక కాగితం అందుకుని, "ఈ ఆసామీ ఈ ఆఫీసుకు కొత్తగా వచ్చినవాడు. ఇతని గురించి సమాచార మేమీ ఈ ఆఫీసుకు ఇంతవరకూ తెలియదు. కనుక ఇతని గురించి దర్యాప్తు జరిపి, సమాచారము పంపించవలసిందని సదరు జిల్లా కలెక్టరును కోరవలసి వుంటుంది" అని వ్రాసి ఆ కాగితాన్ని చయనులు కిస్తూ, "ఎక్కణ్ణుంచి వచ్చావో అక్కడికే పో. ఇక్కణ్ణుంచి తక్షణం వెళ్ళిపో" అంటూ కసిరాడు.

చయనులు అలా జరుగుతుందని ఊహించలేదు. వ్యవహారం బెడిసి కొట్టడంతో చేసేదేమీ లేక, దిగివచ్చిన మెట్లన్నీ ఆయాసపడుతూనే ఎక్కి, మళ్ళీ పెద్ద అధికారిని దర్శించుకున్నాడు.

ఆ నాలుగు నెలల్లోనూ తనుపడ్డ పాట్లన్నీ దీనంగా చెప్పుకున్నాడు—అక్కడ ఉన్న వాళ్ళలో చెప్పుకున్నది కాస్త ఓర్పుతో వినేవాడు ఆయనే కనక.

"పోనీలెండి, పంతులుగారూ! జరిగిందేదో జరిగిపోయింది. ఏమీ అనుకోకండి. ఒక్కసారి వెళ్ళి మీ జిల్లా కలెక్టరును కలుసుకుని, మీ ఉద్యోగ జీవితం చరిత్రను వ్రాయించి కూడా తీసుకురండి. ఉత్తరం వ్రాసిస్తాను. అది వచ్చిన వెంటనే మీ సంగతి ఫైసలు చేస్తాను" అంటూ నయాన చెప్పి, ఉత్తరం వ్రాసిచ్చి, చయనులును రైలెక్కించి పంపించేశాడు.

ఆ ఉత్తరంతోసహా చయనులు మూడవ నాటికల్లా జిల్లా కలెక్టరాఫీసుముందు ప్రత్యక్షమయ్యాడు. వచ్చిన వెంటనే కలెక్టరుగారిని దర్శించుకోవాలనుకున్నాడు. కానీ, ఆ దర్శనం అంత సులభంగా అయ్యేదా!

కలెక్టరాఫీసు అంటే మహా సముద్రంలాంటిది. అందులో ఎన్ని జలగలు, ఎన్నిరకాల చేపలు! వాళ్ళంతా ఒకే సంతతికి చెందినవాళ్ళై, వాళ్ళలో వాళ్ళే ఒకరిని ఒకరు కబళిస్తూ ఉంటారు. ఇక వేరే, పైవాళ్ళ మాట చెప్పాలా? అలాంటి సరస్సు మధ్య, ఒంటి స్తంభం మేడ కట్టించుకుని అందులో కలెక్టరుగారు ఒక్కరూ కూర్చుంటారు. ఆయన్ను కలుసుకోవడమంటే, బాలనాగమ్మ కథలో చిలకను పట్టుకున్నట్లే!

చయనులు గతంలో ఈ జలగల బాధనుంచి బయటపడడానికి పడిన ప్రయాస ఇంతా అంతా కాదు. తనదగ్గర మిగిలిన నెత్తురంతా వాటికి అర్పించినా, ప్రతిఫలం చూడకుండానే కళ్ళు మూశాడు.

మళ్ళీ కలెక్టరాఫీసుకు రావడంతో, 'ఇంకా ఎన్ని పాట్లూ పోట్లూ అనుభవించాలో' అనుకున్నాడు చయనులు. 'ఆ రోజుల్లో తనదగ్గర ఏ కొంచెమో రక్తమైనా మిగిలివుంది. ఇప్పుడు రక్తం కాదుకదా, పీక్కుతినడానికి చర్మం కూడా లేదు' అనుకున్నాడు. అనుకుంటూనే నీళ్ళల్లో దిగాడు.

చయనులు సరస్సులో దిగడంతోనే, 'ఎవరో వస్తున్నా'రంటూ అందులో ఒక్కమారుగా సంచలనం పుట్టింది. జలగలూ; చిన్నా, పెద్దా చేపలూ; మొసళ్ళూ—అందరూ ఎవరి జాగ్రత్తలో వాళ్ళు సిద్ధంగా ఉన్నారు. కొందరు గబగబా వచ్చి, చయనులును బలవంతంగా లాక్కెళ్ళి కొన్నాళ్ళపాటు తమదగ్గర ఉంచుకుని, ఏమీ ఫలితం కనిపించకపోవడంతో వదిలేసేవారు, అతని కర్మాని కతణ్ణి. వాళ్ళ తాపత్రయానికి చయనులు తనలో తాను నవ్వుకుంటూనే ఒక్కొక్కళ్ళను వదుల్చుకుంటూ, ఎలాగో ఒంటి స్తంభం మేడమీదికి చేరుకున్నాడు. అక్కడ కొన్నాళ్ళపాటు అయ్యగారి దర్శనంకోసం అహర్నిశం కాపలా కాస్తూ కాలక్షేపం చేశాడు.

ఎలా అయితేనేం, ఒకనాడు అయ్యగారికి దయ కలిగింది చయనులు మీద. వెంటనే లోనికి ప్రవేశపెట్టమని కాపలా మనిషికి హుకుం జారీ చేశాడు.

చయనులు లోపలికి ప్రవేశించడంతోనే, "అయ్యా, ఎవరు మీరు? ఎక్కడనుంచి వచ్చారు? మీ రాకకు కారణమేమిటి?" అంటూ అధికార స్వరంతో ప్రశ్నలు కురిపించాడు.

చయనులు చేతులు జోడించుకునే ఆయన ప్రశ్నలన్నిటికీ దీనంగా జవాబు లిచ్చాడు. తను పోవడంతో తన భార్య ఎలాటి బాధలు పడుతున్నదీ మొరపెట్టుకున్నాడు. తను వచ్చిన పని గురించి చెబుతూ, ప్రభుత్వ శాఖాధిపతుల దగ్గరనుంచి తెచ్చిన ఉత్తరాన్ని కలెక్టరుగారికి అందించాడు.

ఆయన ఆ ఉత్తరాన్ని చదువుకుని, వెంటనే



కినుక

చిత్రం—రెడ్నం తేజోసూర్యారావు
(విజయనగరం—2)

టెలిఫోన్ల ద్వారా ఎవరెవరితోనో మాట్లాడి, "ఎంత ప్రయాసపడి ఇంతదూరం వచ్చావయ్యా, పంతులూ! నీ ఉద్యోగ జీవిత సర్వస్వం పదేళ్ళక్రితమే పంపించేశాము కదటయ్యా, వాళ్ళకు? మళ్ళీ వాళ్ళ కిదేం బుద్ధయ్యా, ఏమీ తెలియదంటూ వ్రాస్తున్నారు? వాళ్ళకు ముట్టినట్లు రసీదు కూడా మాకు వచ్చిందే. ఇప్పుడేం చెయ్యడం?" అంటూ కొన్ని క్షణాలు ఆలోచించి—

"చయనులుగారి ఉద్యోగపర్వం నిజ ప్రతిని పదేళ్ళక్రితమే ఫలానా తేదీన, ఫలానా నెంబరుగల ఉత్తరంతో పంపించడం జరిగింది. అది తమ ఆఫీసులో అందుకున్నట్లు రసీదు కూడా ముట్టింది. కనుక ఈ విషయమై అవసరమైన దర్యాప్తులను మీ ఆఫీసులోనే జరపవ

## అమూల్య గ్రంథములు

| | |
|---|---|
| అబలా జీవితం | రు. 10—00 |
| గాంధీ జీవితం బొమ్మలతో | రు. 2—00 |
| నెహ్రూ జీవితం ,, | రు. 2—00 |
| డాక్టర్ రాజేంద్రప్రసాద్ జీవితం | రు. 2—00 |
| రాజర్షి రాధాకృష్ణన్ జీవితం | రు. 2—00 |
| ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి | రు. 8—00 |
| వినువీధిలో వింతలు | రు. 6—50 |
| భాగవతం పద్యం పూర్తి 12సం. | రు. 19—00 |
| భారత ఆదిపంచకం వచనం | రు. 20—00 |
| గానకళాబోధిని | రు. 20—00 |

**బాలసరస్వతి బుక్ డిపో, మద్రాసు-1.**


## ప్ర క ట న


### శ్రీకాకుళం నరసింహారావుకు

నీవు ఇల్లు విడిచిపోయినది మొదలు నీ తల్లి నీయందు బెంగపెట్టుకొని నిద్రాహారములు మాని దుఃఖసాగరమున మునిగియున్నది. నీవు లేనివే ఇంటిలో ఎవరికీ ఏలాటి సంతోషమూ లేదు. గనుక నీవు వెంటనే ఇంటికి తిరిగి రావలసినది. నీ కేలాటి కొరత యుండదు.

నీ ప్రియమైన తండ్రి,

శ్రీకాకుళం రాధాక్రిష్ణయ్య

కడప.




# ఎర్రతేప

సిందిగా కోరడమైంది. ఇందు విషయమై ఇక్కడ మేము ఇంతకంటే ప్రస్తుతం వేరేమీ చేయగలిగింది లేదు" అని వ్రాసి దయానులు చేతికిచ్చి, మళ్ళీ అతన్ని రాజధానిపోయే రైలెక్కించి పంపించేశాడు.

ఆరు మాసాలైనా తిరగకుండా మళ్ళీ వచ్చిన దయానులును చూడడంతోనే ప్రభుత్వ శాఖాధిపతి ఎంతో ఆశ్చర్యపోయాడు. అతను తెచ్చిన ఉత్తరం చదువుకోవడంతో అంతకంటే ఎక్కువగానే కోపం కూడా కలిగిం దాయనకు.

వెంటనే ఆ ఉత్తరంమీద ఎర్ర సిరాతో— అతి ముఖ్యమూ, అత్యవసరమూ అయిన దయానులుగారి ఉద్యోగపర్వాన్ని వెతికి, పక్షం రోజుల్లో తనముందు పెట్టాలని ఆ వ్యవహారాలు చూసే విభాగం వారికి హుకుం జారీచేస్తూ, అలా చేయనిపక్షంలో ఈ వ్యవహారంలో కాలహరణం జరగడానికి బాధ్యులైనవారందరిమీదా తను చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిక చేస్తూ వ్రాసి, ఆ ఉత్తరాన్ని తనకింది అధికారికి అందించమంటూ దయానులును పంపించేశాడు.

అది చదువుకున్న చిన్నాయన, ఎందుకైనా మంచిదని ఆ ఉత్తర ప్రతు కాపీలు తీయించి, అన్ని సెక్షన్లకూ పంపించాడు.

అంతే!

అంతవరకూ నిద్రిస్తున్న మనుష్యులందరూ ఒక్కసారిగా మేల్కొన్నారు. ఏం చేయాలో ఎవరికీ తోచక, ఎవరికి వారే అటూ ఇటూ పరుగులెత్తసాగారు. మొత్తం డిపార్టుమెంటులోనే ఎక్కడలేని కలవరం పుట్టింది. అందరూ కలిసి ఆఫీసులోపలి దుమ్ము దులిపారు—ఫైళ్ళన్నీ ఒక్కొక్కటే తీసి. దయానులుగారి ఉద్యోగపర్వం కోసం ఒకటికి రెండుసార్లు వెతికారు. కానీ, ఆ అపూర్వ గ్రంథం ఎక్కడా, ఎవరికీ కనిపించలేదు.

ఎవరి బతుకు పండబోతున్నదో? అని ఎవరికి వారే భీతిచెందారు.

అట్టి తరుణంలో —

ఒక నక్కజిత్తుల నల్లి కళ్ళజోడువాడు చిన్న దారి చూపించాడు, రానున్న ఆపదలోనుంచి అందరూ బయటపడడానికి.

ఆ దారినే 'నోట్' రూపంలో —"సార్! దయానులుగారి ఉద్యోగపర్వం పది సంవత్సరాల క్రితమే పంపించినట్లు జిల్లా కలెక్టరువారు వ్రాస్తున్నారు. అనగా, ఆ గ్రంథరాజం నాటి అవిభక్త రాష్ట్రాధికారులకు అందినట్లు రుజువౌతున్నది. దరిమిలా రాష్ట్ర విభజన జరగడమూ, రికార్డుల పంపకమూ జరిగింది. సదరు రికార్డుల పంపకంలో పైన పేర్కొన్న గ్రంథం మన రాష్ట్రానికి అందిందో, లేదో ఈ డిపార్టుమెంటువారికి వర్తమానం లేదు. పైగా, అది మన డిపార్టుమెంటుకు వచ్చినట్లు దాఖలా కూడా కానరావడంలేదు. కనుక, ఈ విషయమై సత్వర చర్యలు తీసుకొనేటందుకుగాను పూర్వ రాష్ట్ర శాఖాధిపతులను సంప్రదించేటందుకు అనుజ్ఞ ఇప్పించవలసిందని కోరడమైనది" అంటూ వ్రాసి, పై అధికారికి అందరి తరపునా పంపించాడు.

పదిహేనవ నాటికల్లా అన్ని మెట్లనూ ఎక్కి, అందరి ఆమోదముద్రనూ పొందివచ్చిన ఆ సవ్యమైన కోర్కెను పెద్ద అధికారి పరిశీలిస్తూ ఉండగా, అన్నాళ్ళూ అహోరాత్రాలు ఆశగా ఎదురుచూస్తున్న దయానులుకు కాస్త ఉత్సాహం కలిగింది.

అయితే, అది క్షణికం మాత్రమే!

నోటు చదువుకున్న పెద్దాయన—"అయ్యా, దయానులుగారూ! చూస్తున్నారా నా అవస్థ. అది వస్తేగానీ ఏ పనీ జరగదు. కొన్నాళ్ళపాటు మీరు కిందఉన్న గుమస్తాగారి సత్రంలో బస చెయ్యండి. ఈలోగా మీ ఉద్యోగపర్వాన్ని సంపాదించే ప్రయత్నం చేస్తాను. అది వస్తేనేగానీ మిగతా పనులు జరగవు" అని సెలవిచ్చాడు.

దయానులు బదులుచెప్పలేక, తిన్నగా వెళ్ళి, కింద గుమస్తా అజమాయిషీలో ఉన్న సత్రంలాంటి టేబిలుమీద కండువా పరుచుకుని నడుం వాల్చాడు.

దయానులు అలా అటు వెళ్ళగానే, పెద్దాయన ఆజ్ఞానుసారం పూర్వ రాష్ట్ర ప్రభుత్వంవారికి ఈ విషయమై తాఖీదులు పంపటానికి ఏర్పాట్లు చురుకుగా జరిగాయి.

స్వస్థలమైతే స్థానబలం కొద్దీ, అదెట్లాగైనా, ఎప్పటికో ఒకప్పటికి పనులు సానుకూలమయ్యే అవకాశం ఉంటుంది. పరాయి చోటులో పిలిస్తే పలికే వారన్నా ఉండరు. పైగా, కాగితాలతో పలకరింపులకు వెళ్తే కన్నెత్తి చూసేవాళ్ళు కూడా కరువైపోతారు. అదే పని జరిగింది దయానులుగారి విషయంలో కూడా.

పర ప్రభుత్వం కొలువుకు ప్రయాణం చేసి వచ్చిన ఉత్తరం సింహద్వారాన్ని చేరుకున్నది మొదలు, చివరి అంతస్తును చేరేవరకు పడ్డ యాతనలు ఇన్నీ, అన్నీ కావు.

అయినా, ఏ సుఖమయావస్థలో ఉన్నారో సింహాసనాధీశ్వరులు — 'ఫర్ నెసెసరీ యాక్షన్' అని వ్రాసి పక్కనున్న ట్రేలో పడేశారు, ఆ ఉత్తరం ఆయన హస్తాలకు చేరగానే. అంతే. అది ఎక్కడికి వెళ్ళాలో అక్కడికే చేరుకుంది.

అక్కడున్న పూజారి ఆ ఉత్తరాన్ని చూస్తూనే 'సాంబారా, గోంగూర పచ్చడా' అని పరిశీలించి, గోంగూర పచ్చడే కనక నాలుగు నెలలపాటు చక్కగా నిలవుంటుందని నిర్ధారణ చేసుకుని, అలమార్లో భద్రంగా దాచేశాడు. కొత్త ప్రభుత్వంవారినుంచి ఉత్తరాలమీద ఉత్తరాలు వచ్చినా,

అతనికి చీమ కుట్టినట్టయినా అనిపించలేదు.

ఆలాగాను ఇక విధిలేక, ఒకమంచి ముహూర్తం చూసి, "రాష్ట్ర విభజన సందర్భంలో మీ ప్రభుత్వానికి చెందవలసిన రికార్డులన్నీ అప్పుడే పంపించివేయడం జరిగింది. కనుక, మీ ప్రభుత్వం తాలూకు రికార్డు ఆఫీసరుగారిని ఈ విషయమై సంప్రదించవలసింది" అంటూ జవాబు వ్రాసి చేతులు కడుక్కున్నాడు.

ఇలాంటి సమాధానం రావడంతోనే ఆ ఆఫీసులో మళ్ళీ అలజడి కలిగింది. సత్రంలో ఒళ్ళు మరిచి నిద్రిస్తున్న చయనులు గారికి సంగతి తెలియనివ్వరాదని అంతా కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. వారలాంటి తీర్మానం చేయడానికి బలమైన కారణాలు రెండు ఉన్నాయి. ఒకటి, చయనులుగారు తెలిస్తే అతను మళ్ళీ వెళ్ళి పెద్దాయనతో మొర పెట్టుకోకుండా ఉండడు. రెండు, పెద్దాయనకు తెలిస్తే కాలహరణం జరుగుతున్నందుకు ఆయన మండిపడి, ఆ మంటల్లో తమ నందరినీ భస్మం చేయకమానడు. అందుకని, ఈ సంగతిని గుప్తంగానే ఉంచి, పాత రికార్డులను పరిశోధించడానికి ఒక గుమాస్తారాయుణ్ణి జరూరుగా సెంట్రల్ రికార్డు ఆఫీసుకు పంపించారు.

ఆ ఆఫీసు ఒక దండకారణ్యం లాంటిది. అక్కడ ఉండేటటువంటి బహుళ పాదులు, చతుష్పాదులు, ద్విపాదులు, నిష్పాదులైన రకరకాలైన జంతు క్రిమికీటకాదులు ప్రపంచంలో ఏ మ్యూజియంలోనైనా కానరావు. వాటి ఆహారంకోసం బలి అయిపోయిన రికార్డులలో పోయినన్ని పోగా, మిగిలినవాటిలో అవసరమైనవి తప్ప అన్నీ దొరుకుతాయి. చయనులుగారి ఉద్యోగపర్వం అతి ప్రశస్తమైనది కనుక, అవి కూడా అదృశ్యం కావడంలో ఆశ్చర్యంలేదు.

తుగ్లకు రాజధాని ఒకచోటినుంచి మరొకచోటికి మారినట్లు ఈ రికార్డులు కూడా ఒక స్థలంనుంచి మరొక స్థలానికి మారడంలో—ఆదిలోనే కూవంనదిలో పాతర వేయబడ్డాయో, తుంగభద్రలో సంగమించాయో, కృష్ణలో కలిసిపోయాయో, మూసీలో మాయమయ్యాయో ఆ భగవంతునికే ఎరుక!

ఇలాటి పరిస్థితుల్లో గుమాస్తారాయుడు ఉత్త చేతులతో తిరిగి వచ్చేయడంతో, చేసేదేమీ లేక, చయనులుగారిని మేలుకొలిపి, ఇన్నాళ్ళూ ఆయనకోసం తాము పడ్డ పాట్లన్నీ ఏటి సామూహికంగా వివరించుకున్నారు ఆ పెద్దను వాళ్ళందరూ. తమమీద దయ ఉంచుతూ, ఆయనను తాను పనిచేసిన ఆఫీసుకు మళ్ళీ వెళ్ళి, తమ దివ్య చరిత్రను తిరిగి వ్రాయించి తెస్తే, క్షణాల్లో ఆయన పని పూర్తిచేసి పంపించగలమని ప్రాధేయపడి, చయనులుగారు ఒప్పుకునేటట్లు చేశారు. పెద్దాయనకు తెలిస్తే తమ బతుకులు నాశనమైపోతాయని, అందువల్ల వారి దృష్టికి వెళ్ళకుండానే, ఈ కార్యం పూర్తి చేసుకురావలసిందని బతిమాలుకున్నారు.

ఆ పరిస్థితుల్లో చయనులుకు "సరే" అనక తప్పలేదు.

వెంటనే చిన్నాయన సంతకంతో ఉత్తరం ఇచ్చి చయనులుగారిని స్వగ్రామం పంపించారు అందరూ కలిసి.

ఆ ఉత్తరం పట్టుకుని మూడవనాటికల్లా స్వగ్రామంలో తను పనిచేసిన తాలూకా ఆఫీసుకు వచ్చాడు చయనులు. ఉత్తరంతోసహా వచ్చిన చయనులు ఆత్మ స్వరూపాన్ని నిజరూపంలో ప్రతిబింబింపజేసుకున్న ఒకప్పటి సహ గుమాస్తాల్లో ఇంకా బతికి బాగున్నవాళ్ళూ, కొత్తగా ఉద్యోగంలో చేరినవాళ్ళూ—అందరూ కలిసి వెంటనే సానుభూతి సభ జరిపి, ఆయన గతించిన దాదిగా పరలోకంలో ఆయనగారి ఆత్మ పొందుతున్న క్షోభనూ, ఇహలోకంలో ఆయన భార్య పడుతున్న బాధలనూ తలుచుకుని కన్నీళ్ళుకార్చారు.



ఒంటరి

చిత్రం—గోలి నాగేశ్వరరావు (హైదరాబాదు)

శాఖాధిపతులనుంచి ఎకాయెకిని ఉత్తరం వచ్చిందన్న భయంవల్లనో, చయనులుగారియందు సానుభూతివల్లనో—మిగతా పనులన్నీ పక్కకు నెట్టి, క్షణాలమీద చయనులుగారి ఉద్యోగ చరిత్రను అంతావలిసి తిరిగి రచించి, ఆ బృహద్గ్రంథంతోసహా వారం రోజులైనా తిరగకుండానే, పెళ్ళికొడుకులా చయనులుగారిని రాజధాని వెళ్ళే రైలెక్కించి పంపించారు.

ఈసారి చయనులు ఉత్సాహంగా, హుషారుగానే వచ్చాడు రాజధానికి. ఆయన హుషారుకు తగ్గట్టుగానే ఆదిలో అనుకున్న మాటప్రకారం చయనులుగారి పనులన్నీ చకచకా జరిగిపోయాయి.

తుమ్ములు, కొట్టివేతలు, తికమకలు ఏమీ లేకుండా చయనులుగారికి ముట్టవలసిన బకాయిలను అక్షరాలా మంజూరు చేస్తూ, ఆయన వారసురాలైన నరసమ్మగారికి వెంటనే చెల్లించే ఏర్పాట్లు చేయమని జిల్లా కలెక్టరుకు ఉత్తరం పంపించడం జరిగింది.

తను నరసమ్మకోసం పడిన ఈ తాపత్రయాన్నంతటినీ స్వస్థలం వెళ్ళినప్పుడు స్వయంగా కంతో కనిపించి చెప్పాలనుకున్నాడు చయనులు. కానీ, ఆఫీసు పనుల తొందరలో వీలుచిక్కక, చెప్పలేకపోయాడు. ఏమైతేనేం—ఈనాటికన్నా అన్ని పనులూ పూర్తయి, త్వరలో నరసమ్మ కష్టాలనుండి గట్టెక్కుతుంది కదా—అన్న సంతృప్తి కలగడంతో హాయిగా ఊపిరి పీల్చి అంతర్ధానమయ్యాడు.

పై ఆఫీసునుంచి వచ్చిన అజ్ఞను పాటిస్తూ, జిల్లా కలెక్టరుగారు, స్వర్గీయ చయనులుగారికి చెందవలసిన బకాయిలు ఆయన వారసురాలైన నరసమ్మగారికి వెంటనే చెల్లించమని తాలూకా (ఆఫీసు) వారిని ఆజ్ఞాపిస్తూ ఉత్తరం పంపించారు. ఆ సొమ్మును అందుకోవడానికి వీలుగా నరసమ్మగారి పేర 'పే ఆర్డరు'ను రిజిస్టర్డు పోస్టులో పంపించారు.

ఆ రిజిస్టర్డు ఉత్తరాన్ని ఇవ్వడానికే వీరాస్వామి నరసమ్మగారికోసం నలుదిక్కులా చూశాడు.

'నరసమ్మగారు ఎదురుచూస్తున్న ఉత్తరం బహుశా ఇదే అయివుంటుంది' అనుకున్నాడు వీరాస్వామి.

సాధారణమైన ఉత్తరం కాదు, రిజిస్టరు ఉత్తరం!

అందుకే వీరాస్వామి ఆత్రుతగా నరసమ్మగారికోసం చూశాడు.

అయినా అక్కడ నరసమ్మగారు లేరు. రోజూ అవేళకు అక్కడ కనిపించే నరసమ్మగారు ఆనాడు కనిపించకపోవడంతో ఆశ్చర్యపోయాడు. చుట్టుపక్కల ఎక్కడైనా కూర్చున్నారేమోనని గొంతెత్తి గట్టిగా పిలిచాడు.

సమాధానం రాలేదు.

వీరాస్వామి హృదయం జాలితో నిండిపోయింది.

'పాపం! ఎన్నాళ్ళు ఎదురు చూశారు, ఈ ఉత్తరంకోసం ఆమె! ఎప్పటికీ రాలేదని నిరాశ పడిపోయుంటారు. వెంటనే ఈ ఉత్తరాన్ని ఆమెకు అందించాలి' అనుకుంటూ మిగతా పనులన్నీ వెనక్కునెట్టి, త్వరత్వరగా నరసమ్మగారింటికి వెళ్ళాడు వీరాస్వామి.

వీరాస్వామి నరసమ్మగారింటికి చేరుకునేసరికి ఆమె భౌతికకాయం నలుగురు వాహకుల భుజాలమీదికి లేచి ముందుకు నడిచింది.

ఆ దృశ్యాన్ని చూస్తూ చైతన్యరహితుడైన వీరాస్వామి "నరసమ్మగారూ! ఇదిగో మీకు ఉత్తరం వచ్చింది" అంటూ పేలవంగా అన్నాడు. ★

STATE CENTRAL LIBRARY HYDERABAD